W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

27-3-2025



## డిప్యూటీ సీఎం భట్టికు సీతారాముల కళ్యాణం ఆహ్వానం

04



02

## ఆడపిల్ల పుట్టడం అదృష్టం

ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించు కోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



04

## ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు

- ప్రజా వేదికలో బయటపడ్డ అవినీతి
- జరిమానాలకు ఆదేశాలు జారీ



## భద్రాచలంలో కుప్పకూలిన

# ఆరు అంతస్తుల భవనం

### నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం

- శిథిలాల కింద చిక్కుకున్న కూలీలు!
- ఫిర్యాదులున్నా చర్యలేదు
- ఐటీడీఏ ఆదేశాలను బేఖాతర్ చేసిన అధికారులు!
- భద్రాచలం అక్రమ నిర్మాణాలకు అడ్డా
- ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలా?
- పాత భవనంపై నాలుగు అంతస్తులు
- నాసిరక నిర్మాణమే ప్రాణాలు బలితీసుకున్నదా?
- ట్రస్ట్ పేరిట విరాళాలు, అక్రమ భవనం
- భవన యజమాని పరారైపోవడంతో అనుమానాలు!

ఖమ్మం, మహా

“భద్రాచలం పట్టణం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. వాణిజ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ పవిత్రక్షేత్రంలో, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం సాగుతున్న ఓ ఆరం తస్తుల భవనం ఒక్కసారిగా కూలిపోయి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదం ఊహించనిది, కానీ పూర్తి బాధ్యతా రహితంగా సాగిన నిర్మాణ ప్రక్రియకు ప్రతిఫలంగా మారింది.

09



# ఆడపిల్ల పుట్టడం అదృష్టం

## ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు అందజేయనున్న జిల్లా అధికారులు

## అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా కృషి

### మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**తల్లాడ, మార్చి -26, మహా:** ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి- భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తే తనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని, ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని, ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి, ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బానోతు కృష్ణవేణి, అత్తగారైన బాణోత్ ఇందిరా మాట్లాడుతూ, ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని, జిల్లా కలెక్టర్ గారు మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని, జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని, మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ గారు ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, తహసిల్దార్, గ్రామస్తులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఆర్ ఎస్ దరఖాస్తుల ప్రక్రియపై సమీక్ష సమావేశం

**బోనకల్, మహా:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి అధ్యక్షతన కార్యక్రమానికి తాసిల్దార్ అని శెట్టి పున్నమి చందర్ పాల్గొన్నారు, (8)గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి డిటిసిపిఓ అధికారులు మాట్లాడుతూ బోనకల్, చిరునోముల, రావినూతల, జానకిపురం, ముస్తికుంట్ల, సీతానగరం, పెద్దబీరవల్లి,కలకోట క్షేత్రస్థాయి ధృవీకరణలో తలెత్తే వివిధ రకాల సందేహాలను నివృత్తి చేసి, దరఖాస్తు ప్రక్రియపై తాజా పొందుపరచబడిన కార్యకలాపాలను పంచాయతీ కార్యదర్శులకు వివరించారు,ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీఎస్ శాస్త్రి,ఆర్ఐలు ఎం నవీన్ కుమార్,మైథిలి,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## బాలల సంరక్షణ అందరి బాధ్యత

**బోనకల్, మహా:** బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుపై మండల అభివృద్ధి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కమిటీ ఏర్పాటుకు బాలల పరిరక్షణ విభాగము నుండి వచ్చిన అవుట్ రీచ్ వర్కర్ఎండీ లాల్ బి మాట్లాడుతూ 18 సంలోపు పిల్లలు,బడి బయట పిల్లలు బాల కార్మికులు, బాల్య వివాహములు, భిక్షాటన దత్తత చట్టపరంగా తీసుకొనుటకు గల నియమ నిబంధనలు అక్రమ దత్తత వల్ల కలిగే చట్టపరమైన చర్యలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ దానయ్య ఐకెపి ఎపిఎం సురేంద్ర బాబు, పోలీసు డిపార్ట్మెంట్ ఎస్వీ కోటారెడ్డి, స్వచ్ఛంద సంస్థ ఎఫర్ట్ సభ్యులు సురేష్, గురవమ్మ, రాణి, బాలికలు సింధు, లక్ష్మి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మన పాప మన ఇంటికి మణిదీపం: జిల్లా వైద్యాధికారి

**బోనకల్, మహా:** ఖమ్మం జిల్లాలో ఆడపిలల్ల పుట్టిన ఇంటికి జిల్లా అధికారులు వెళ్లి వారింట్లో మిఠాయి బాక్సు ఇచ్చి శుభాకాంక్షలు చెప్పాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇటీవలే తెలపాగ.బుధవారం తాజాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతిబాయి భాయ్ మన పాప మన ఇంటికి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొట్టమొదట ఆడపిల్లకు జన్మనిచ్చిన బ్రాహ్మణపల్లి గ్రామంలో దంపతులను మండల ఎంపీడీవో రురావత్ రమాదేవితో కలిసి వారికి కలెక్టర్ స్వీట్ బాక్స్ను పంచారు, అటు అమ్మాయి ఇటు అబ్బాయి తల్లిదండ్రులను కూడా శాలువతో ఘనంగా సత్కరించారు.



## ఎంపీ చొరవతో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బోనకల్,మహా:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్య వసర వైద్య చికిత్స పొందిన పేదలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి సిఫారసు తో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ మండలంలోని గోవిందాపురం(ఏ) గ్రామానికి చెందిన భాగం శ్రీలక్ష్మికి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారురాలకు చెక్కును అందజేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు చర్యలు

ఖమ్మం, మార్చి -26, మహా: మండలాల్లోని పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి మండల కేంద్రంలో చేపట్టిన మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పురోగతి, పైలెట్ గ్రామాలలో గ్రౌండ్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల స్థితిగతుల వివరాలపై కలెక్టర్ మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన 850 లబ్ధిదారులలో ఇంటి నిర్మాణానికి ముందు డబ్బులు పెట్టుకోలేని 369 మంది నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని నిర్ణయించామని అన్నారు.

FOLLOW: @ANNTELUGU
27-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

## 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం , మార్చి -26:మహా:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సెంటర్ ను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో చీఫ్ సూపరింటెండెంట్ కె. శేఖర్ రావు, డిపార్ట్మెంట్ అధికారి ఎన్. శ్రీనివాస చారీ, సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిహెచ్ఏ (ఎం) సిహెచ్. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# నీట్ ఫిజిక్స్ కు ఉచిత శిక్షణ




**ఖమ్మం, మార్చి 26, మహా:** దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షకు ప్రిపేర్ అయ్యే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పేపర్ కు 15 రోజులపాటు జమ్మిబండ వెనుక బజార్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వి శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సుమారు 17 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతారని, ప్రతి సబ్జెక్టులో ప్రావీణ్యత సాధించగలిగితేనే మంచిర్యాంకును పొందగలమన్నారు. కొందరు బైపీసీ విద్యార్థులు సైకలాజికల్ గా గణితం అంటే భయపడుతుంటారు. అలాంటి విద్యార్థులకు సరైన ప్రాణాలికా సాధనతో 20 రోజులలో 100 మార్కులకు పైగా సాధించవచ్చు అన్నారు. పాఠ్యాంశాలను ఈజీ, మీడియం, హార్డ్ గా విభజించుకొని కొద్దిపాటి సాధన తో మంచి మార్కులు సాధించవచ్చు అన్నారు. మే 4న జరిగే నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఖమ్మం విద్యార్థులు నీట్ ఫిజిక్స్ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7801023694, 9441481014 లను సంప్రదించాలన్నారు.

# వ్యవసాయ ప్రోత్సాహకానికి కేంద్రం ఏం చర్యలు చేపడుతోంది..?



**ఖమ్మం - మహా:** రెండు హెక్టార్ల లోపు సాగు భూమి ఉన్న చిన్న, సన్న కారు రైతుల వ్యవసాయ యాంత్రీకరణ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. దేశంలో వ్యవసాయ యాంత్రీకరణ ప్రస్తుత స్థాయి వివరాలను కోరారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపిన వివరాలు ఇలా..చిన్న, సన్నకారు రైతుల వ్యవసాయ సాగుకు సంబంధించి.. యాంత్రీకరణ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ శాఖ(డీఏఎఫ్డబ్ల్యూ), కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఎస్ ఎంఏఎం సబ్ మిషన్ ద్వారా.. యంత్రాల కొనుగోలుకు రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం.యంత్రాలు, పరికరాలను అందించేందుకు కస్టమ్ హైరింగ్ సెంటర్ ( సీహెచ్ సీ)ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలిస్తున్నాం. గ్రామస్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంక్ (ఎఫ్ఎంబీ) స్థాపనకు రూ.2.50 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో 40% గ్రామీణ పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పిస్తున్నాం. గ్రామస్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకు ప్రాజెక్టు వ్యయంలో 80% అనగా రూ.30 లక్షలు అందిస్తాం.

# ఉన్నత స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలి





**ఖమ్మం, మార్చి -26, మహా:** మనం ఎన్నుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తనికెళ్ళలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల చిన్న చూపు ఉన్న దశలో ఎలాంటి చర్చ లేకుండానే మహిళలకు ఓటు హక్కును మన భారత దేశం కల్పించిందని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కాక పోవడమే మహిళల పట్ల ఉన్న వివక్షకు కారణమని గమనించిన ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు ప్రారంభించిందని అన్నారు. చదువులో బాలుర కంటే అధికంగా బాలికలు రాణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్ల పుడితే గర్వ కారణం అని చాటి చెప్పేందుకు జిల్లాలో గర్ల్ ప్రైడ్లి అనే వినూత్న కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, జిల్లాలో ఎక్కడ ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారి స్వీట్ బాక్స్ తో వెళ్ళి ఆ కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం సంక్షేమ హాస్టల్లో ఉన్న బాలికలకు అధిక బాధ్యత ఉందని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునేందుకు చాలామంది ఎదురు చూస్తున్నారని, మీరు రాణించి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకొని నలుగురికి ఆదర్శం కావాలని కలెక్టర్ తెలిపారు. గత తరాల మహిళలకు చదువుకునేందుకు అవకా శాలు లభించలేదని, తన అమ్మమ్మ పెళ్లి తర్వాత చదువుకున్నారని, ప్రస్తుతం తమ కుటుంబం అంతా చదువుకొని మంచి స్థానంలో ఉండేందుకు అమ్మమ్మ కారణమని, తన భార్య కూడా యూపిఎస్సి రాసి ఢిల్లీలో ఉన్నత బాధ్యతలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ధైర్యం కల్పించి ఎన్నికల విధులు కేటాయిస్తే చిత్తశుద్ధితో నిర్వహించి నాలుగు కోట్ల నగదు, మద్యం, బంగారం జప్తు చేసి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో కీలకమైన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. మహిళలకు చేయలేని పని అంటూ ఏదీ ఉండదని, మనలో ఉన్న సామర్థ్యంపై నమ్మకం పెంచు కోవాలని అన్నారు. గురుకుల హాస్టల్ లో ఫర్నిచర్, బుక్స్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. మార్చి లోపు గ్రౌండ్ చేసేందుకు ఆస్కారం ఉన్న ప్రతిపాదనలు మాత్రమే పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రజిత, ఉపాధ్యాయులు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థినులు, అధికారులు పాల్గొన్నారు.

### ధైర్యమే విజయం

మన జీవితంలో ధైర్యం చేస్తేనే పైకి ఎదుగుతామని, ఇతరుల మాటలు పట్టుకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. ప్రతి రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యాన్ని ప్రతి మహిళ నిర్దేశించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ విద్యా సంస్థలలో ఉత్తమమైన ప్రతిభ కలిగిన విద్యార్థినులు ఉన్నారని, వీరికి ప్రైవేట్ కంపెనీలోఅవకాశం కల్పిస్తే తప్పనిసరిగా రాణిస్తారని, కంపెనీలకు విశ్వాసంగా ఉంటూ వాటి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు.

### పక్కా ప్రణాళికతో సిద్ధం కావాలి

మహిళలకు ఆర్థిక స్వావలంబన చాలా ముఖ్యమని అన్నారు. ప్రస్తుతం వచ్చే జాబ్స్ ఎలా ఉంటాయ్, భవిష్యత్తులో ఎటువంటి అవకాశాలు వస్తాయి, ఎటువంటి కోర్సులు నేర్చుకోవాలి, రాబోయే రోజుల్లో మరో డీగ్రీ ఎలా పొందాలి వంటి అంశాలను ప్లాన్ చేసుకునేలా మహిళలను సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.

# అమరులైన కమ్యూనిస్టులు చిరస్థాయిగా నిలిచి ఉంటారు



**మధిర మార్చి 26 మహా:** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి సిపిఐ జిల్లా నాయకులు మహమ్మద్ రహీం అన్నారు. మంగళవారం మండల పరిధి మల్లవరం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ మచ్చ హనుమంతరావు 27 వ వర్ధంతి వేడుకలు సిపిఐ మల్లారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మచ్చ హనుమంతరావు స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా మచ్చా హనుమంతరావు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి సిపిఐ మండల సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ, లక్ష్మణ్, మచ్చ వెంకటేశ్వరరావు, పద్మ, హనుమంతరావు తల్లి సూరమ్మ సోదరుడు మచ్చ వెంకట రామారావు మల్లారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు కొంగర పుల్లయ్య మల్లారం సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు

## ప్రజా వేదికలో బయటపడ్డ అవినీతి జరిమానాలకు ఆదేశాలు జారీ

**కారేపల్లి, మహా:** ప్రజా వేదికలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అక్రమార్కులకు వరంగా మారింది.పర్యవేక్షించాల్సిన అధికారులే భక్షకులుగా మారారు. దొంగ లెక్కలతో అందిన కాడికి దోచుకుంటున్నారా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పనుల్లో నాణ్యత లేదని,పనులకు సంబంధించిన నిధులను అధికారులతో కలిసి కొన్ని గ్రామాల్లో పక్కదారి పట్టాయని, రికార్డుల్లో మొక్కల పెంపకంపై బిల్లులు పెద్ద మొత్తంలో స్వాహా చేసినట్టు ఉపాధి హామీ సామాజిక తనిఖీలో బట్టబయలు అయింది. మంగళ,బుధవారాలలో ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏడాది పాటు చేపట్టిన ఉపాధి హామీ పనులపై డిఆర్ డిఓ ఏపీడి చుంచు శ్రీనివాసరావు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరిస్తూ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.ఈసందర్భంగా పలు గ్రామాల్లోని నర్సరీలలో మొక్కల పెంపకం సరిగాలేదని,మొక్కల పెంపకానికి అధిక నిధులు వినియోగించి దుర్వినియోగం జరిగినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించినట్లు తనిఖీ బృందం తెలిపింది.మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల పేమెంట్ లో అనుమానాలు ఉన్నాయని కొంతమంది ఆరోపించారు.మండల




వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీలకు గాను రూ.2,36,237లు దుర్వినియోగం చేసినట్లు తేలింది. దీంతో ఒకలక్ష 15 వేల రూపాయలు జరిమానా,ఒక లక్ష ఇరవై ఒక్క వేలు రికవరీ,పంచాయతి రాజ్ శాఖకు సంబంధించి రూ.15,532ల రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. 15 రోజులలో ఇందుకు సంబంధించి రికార్డుల పునర్ పరిశీలన చేసి తిరిగి దాఖలు చేస్తే జరిమానా,రికవరీలలో మినహాయింపులు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివివో సక్రియ,ఏవీవోలు పవన్ కుమార్,శాస్త్రి, ఏపీడి శ్రీదేవి,ఎంపీడీవో సురేందర్, ఎంపీఓ రవీందర్,క్వాలిటీ కంట్రోల్ అధికారి వీరయ్య,సిబ్బంది రమేష్ బాబు,గంగరాజు, రజిత, అజయ్ కుమార్, కోటేశ్వరరావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో ఆర్అండ్‌బి నిర్లక్ష్యం

- హెచ్చరిక బోర్డులు లేక ప్రమాదాలు
- పూర్తికాని సెంట్రల్ లైటింగ్ పనులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని అధికారులు
- భద్రాచలం రహదారిలో డివైడర్‌ను ఢీకొట్టిన లారీ, పెరుగుతున్న ప్రమాదాలు
- కలెక్టర్ ఆదేశాలు ఉన్నా చర్యలు తీసుకోని అధికారులు, ప్రజల్లో ఆందోళన




**అశ్వారావుపేట, మార్చి 26, మహా:** అశ్వారా వుపేటలో రోడ్డు భద్రతా చర్యలు విస్మరించిన అధికారులు ప్రజా ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. ఇటీవల సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించినప్పటికీ, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. భద్రాచలం రహదారిలో మధ్య విభజన (డివైడర్) వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఓ లారీ ఢీకొని ప్రమాదం జరి గింది. రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు పూర్తై నెల గడవకముందే మండల కేంద్రంలో ఇలా హెచ్చరికలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని కళ్లకు కట్టింది. గత నెలలోనే జిల్లా కలెక్టర్ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించినా, ఇప్పటికీ అవి అమలులోకి రాకపోవడం అధికార యంత్రాంగం పనితీరును ప్రశ్నార్థకం చేస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## డిప్యూటీ సీఎం భట్టికు సీతారాముల కళ్యాణం ఆహ్వానం

**ముదిగొండ మార్చి 26 మహా :** మండలపరిధిలో ముత్తారంలోని ఆలయంలో ఏప్రిల్ 6న శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని జరగనున్న సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహెూత్సవానికి ఆహ్వానించేందుకు,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఆలయ కమిటీ చైర్మన్ తుళ్లూరు జీవన్ బాబు,దేవస్థానం ఇంచార్జ్ ఈవో రెంటాల సమత,ప్రధాన అర్చకులు బోర్రా వాసుదేవాచార్యులు బుధవారం కలసి ఆహ్వానం పత్రికను అందజేశారు.ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కచే, సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి ఆర్ సమత, ఆలయ ప్రధాన అర్చకులు బోర్రా వాసుదేవాచార్యులు,శ్రీనివాసచార్యులు, ఆలయ చైర్మన్ తుళ్లూరు జీవన్ బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల అజయ్,కాకి వీరభద్రం,పొదిలి తిరపయ్య,బుచ్చయ్య పాల్గొన్నారు.



## నవోదయ ఫలితాల్లో విజ్ఞాన్ విజన్ ప్రభంజనం..

**కూసుమంచి, మార్చి 26,మహా:** జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరోతరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కూసుమంచి గ్రామంలోని విజ్ఞాన్ విజన్ ప్రభంజనం సృష్టించింది. ఇటీవలే నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించగా, మంగళవారం ఫలితాలను నవోదయ సమితి విడుదల చేసింది. కూసుమంచి మండల ఖేంద్రంలోని విజ్ఞాన్ విజన్ ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు. కేవలం 39 మంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి పరీక్షకు హాజరుకాగా, అందులో 14 మంది విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ కలీం (సాజిద్ పాషా), ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ ఇది ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషి అని కొనియాడారు. కేవలం నవోదయ మాత్రమే కాకుండా ఆల్ ఇండియా సైనిక్, రాష్ట్రీయ సైనిక్, ఏకలవ్య %ఎెంవ% పాఠశాలల ప్రవేశ పరీక్షలకు కూడా పిల్లల్ని సిద్ధం చేస్తున్నామని. తెలియజేయడం జరిగింది.ఈ విజయానికి కారణమైన విద్యార్థులను మెడల్ తో సత్కరించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఉదయ్, సమతా మరియు ఉపాధ్యాయులు మాధవి, అపర్ణ, శోభా, వెంకన్న, నిహర్ష, తదితరులు పాల్గొన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా కరెస్పాండంట్ కలీం తెలియజేసారు. జవహర్ నవోదయ విద్యాలయంకు 14మంది విద్యార్థులు ఎంపికైయ్యారు. ఏ.ఖుశాల్ ప్రదీప్,ఎం.వర్షిత్, పి.దీక్షిత్, డి.దొరబాబు, బి. వినయ్ శ్రీ, కె.కార్తీక్,ఎన్.శివప్రసాద్, బి.అక్షిత్ రెడ్డి, యూ.కౌసిక్ భార్గవ్, వి.సాహాస్ర, ఎం.జెసిక, పి.రిషికేష్,జి. దివజాశ్రీ, పి.ఉమామహేష్ ఎంపికైయ్యారు.



FOLLOW: @ANNTELUGU
27-3-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రైతుల న్యాయమైన డిమాండ్ల కోసం సమరశంఖం

28 కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతు సత్యాగ్రహ దీక్ష | ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ఉద్యమం ఆగదు | రైతు దీక్ష కోసం సన్నాహక సమావేశం

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం , మార్చ్ 26, మహా:** రైతుల న్యాయమైన డిమాండ్ల కోసం భాజపా నిరంతరం పోరాడుతూనే ఉంటుందని భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూనే ఉంటామని వారన్నారు. బుధవారం నాడు ఖమ్మంలో పార్టీ కార్యాలయంలో రైతు సత్యాగ్రహ దీక్ష కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం జిల్లాలో రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు రైతు సత్యాగ్రహ దీక్షలు చేపట్టాలని భారతీయ కిసాన్ మోర్చా నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈనెల 28 వ తేదీన కలెక్టరేట్ వద్ద రైతు దీక్ష చేపడుతున్న వారు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతులు దీక్షకు దిగనున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు.

### రైతుల ప్రధాన డిమాండ్లు

- ★ రైతుల రుణ మాఫీ – ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ నిర్దిష్ట ఆంక్షలు లేకుండా తక్షణమే అమలు చేయాలని డిమాండ్.
- ★ రైతు భరోసా సహాయం – ప్రతి ఎకరాకు 15,000 రూపాయలు ఖరీఫ్, రబీ కలిపి అందించాలని విజ్ఞప్తి.
- ★ కౌలు రైతులకు – వారికీ ప్రతి సంవత్సరం రూ. 15,000 ఆర్థిక సహాయం అందించాలి.
- ★ పంటల బీమా –తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన తక్షణమే అమలు చేయాలి.
- ★ పంట నష్టపరిహారం – విపత్తుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి.
- ★ వరికి బోనస్ – కోరిన ధర రాకపోతే కనీసం క్వింటాలకు రూ. 500 బోనస్ అందించాలి.
- ★ రైతు కూలీలకు మద్దతు – పంట సాగు పనుల్లో ఉన్న కూలీలకు ఒక్కొక్కరికి రూ. 12,000 మద్దతుగా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.


అన్ని ప్రాంతాల రైతులు తమ పరిపూర్ణ హక్కుల సాధనకు సిద్ధం కావాలని, ఈ దీక్షల ద్వారా ప్రభుత్వాన్ని శాశ్వత పరిష్కార చర్యలకు ఒప్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ దీక్షలు రైతాంగ భవితవ్యానికి కీలక మలుపు తిరిగే అవకాశం కల్పిస్తాయని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మరింత తీవ్రమైన ఆందోళనకు సిద్ధమవ్వాల్సి వస్తుందని నేతలు హెచ్చరించారు. రైతు సంక్షేమం కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి అన్ని వర్గాల మద్దతు అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ చిలుకూరు రమేష్ , ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు గుత్తా వెంకటేశ్వరావు, జిల్లా నాయకులు శ్యాంసుందర్, ఎల్లారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్య గేటు తెరిచినందుకు ధన్య వాదాలు: ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం మార్చి 26,మహా:** స్థానిక ఖమ్మం మద్య గేటు ను తెరిచి నందుకు త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ, అధ్యక్షులు సన్నె ఉదయ్ ప్రతాప్ ధన్య వాదాలు తెలిపారు. ఈ మేరకు బుధవారం కమిటీ ఆధ్వర్యం లో గేటు ప్రాంతాన్ని పరిశీలించి రైల్వే ఏ.డి.ఎన్ రమేశ్ బాబు కు బొకే అందించారు. అదేవిధంగా డ్రైనేజీ సమస్య పై ఆయనతో చర్చించారు. అలాగే త్వరలో రైల్వే అధికారులతో,మున్సిపల్ కమీషనర్ తో కూడాచర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేటు తెరవడం పట్ల ధన్య వాదాలు తెలిపారు. దీనికి కృషి చేసిన రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లకు,సిపిఎం,సిపిఐ,టిడిపి, బీజేపీ నాయకులకు,ఛాంబర్ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆర్ యు బి ని నిర్మించాలని కోరారు. అప్పుడే సమస్య శాశ్వతం గా పరిష్కరించ బడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ అఫ్ కామర్స్ అద్యక్ష, ప్రధాన కార్య దర్శులు చిన్ని కృష్ణా రావు, మెంతుల శ్రీశైలం,వ్యాపార వర్గాల బాధ్యులు కాళ్ళ పాపారావు,మన్నెం కృష్ణ,కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, యల్లంపల్లి వెంకట్రావు,సిపిఎం నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు,యర్రా శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,రవి నాయక్ ,పాలడుగు పాపారావు,బొజెడ్ల రామ్మోహన్, ఉపేందర్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**నేలకొండపల్లి, మార్చి 26 మహా:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీయంఆర్ఎఫ్) పేదల పాలిట వరమని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యన మాట్లాడారు...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మంది బాధితులకు మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో సీయం సహాయ నిధి ని అందించినట్లు తెలిపారు. అనంతరం అనాసాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కవి చిలకబత్తిని వీరబాబు ఇటీవల పలు అవార్డులు అందుకున్న సందర్భంగా ఆయన ను ఘనంగా సన్మానించారు. తన రచనలతో ప్రజలను చైతన్యం చేసే విధంగా ముందుకు సాగాలని సూచించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, భద్రయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, బొందయ్య, వాసవి, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, గరిడేపల్లి రామారావు, గుంబా బ్రహ్మం, కడియాల నరేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

**కారేపల్లి, మహా:** విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పించడం కూడా ఉపాధ్యాయుల బాధ్యతేనని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లిలో గల సమీకృత గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు వంటగదులను పరిశీలించారు. వసతి గృహ భవనంలోకి వెళ్లి వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలోకి వెళ్లిన అదనపు కలెక్టర్ విద్యార్థులు ధరించిన దుస్తులు,హెయిర్ కటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ బోధన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు,పాఠశాల వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా,అంతరాయం,హై,లో వోల్టేజ్ సమస్యల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు ఆదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆమె విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



“మా ఇంటి మణి దీపం “ కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండలం చొప్ప కట్లపాలెంలో గుడిపూడి పావనిని అభినందిస్తున్న జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం. ఏ. అలీమ్ లు.



# భద్రాద్రికి శాస్త్రవేత్తల నిలయం

## మైనింగ్ కళాశయానికి విశ్వవిద్యాలయ హోదా!?

## ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయాలని సీఎం

## రేవంత్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

## దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందే విద్యాసంస్థగా తీర్చిదిద్దే యత్నం

## ముఖ్యమంత్రి సానుకూల స్పందనపై మంత్రి తుమ్మల హర్షం



**ఖమ్మం - మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్‌ను విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయాలనే విన్నపంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో మంత్రి తుమ్మల ప్రత్యేకంగా లేఖను అందజేసి, ఈ ప్రతిపాదనపై సీఎం దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే అత్యున్నత మైనింగ్ విద్యాసంస్థలలో ఒకటిగా నిలిచిందని, దీన్ని విశ్వవిద్యాలయంగా మారుస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కళాశాల దాదాపు 400 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండగా, ప్రస్తుతం 800 మంది విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారు. “భూగర్భ సంపదలోని సూత్రాలను లోతుగా అధ్యయనం చేసి, భవిష్యత్‌లో కొత్త శాస్త్రవేత్తలను తయారు చేయడమే మా లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి సహజ వనరుల అధ్యయనం కీలకం. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు జరిగితే భూగర్భ పరిశోధన, మైనింగ్ టెక్నాలజీ, పర్యావరణ భౌగోళిక శాస్త్రం తదితర రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయి” అని మంత్రి వివరించారు. యూనివర్సిటీ స్థాయికి ఎదిగినట్లయితే కొత్తగూడెంలో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెటరీ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి కోర్సులను ప్రారంభించవచ్చని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు నలుదిశల నుంచి వచ్చి విద్యనభ్యసించేందుకు ఇది తగిన వేదిక అవుతుందని, జాతీయ స్థాయిలో సంస్థ రాణించే అవకాశముందని వివరించారు. విశ్వవిద్యాలయం స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవచ్చు. మైనింగ్ రంగం ప్రస్తుత పరిస్థితుల్లో పలు సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ, శాస్త్రీయ విధానాలతో భూగర్భ నిపుణులను తయారు చేస్తే భారతీయ ఖనిజ పరిశ్రమను కొత్త స్థాయికి తీసుకెళ్లవచ్చని తెలిపారు.

### సీఎం సానుకూల హామీ

తుమ్మల వినతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనను పరిశీలించనున్నట్లు హామీ ఇచ్చారు. యూనివర్సిటీ స్థాపన కోసం అవసరమైన అన్ని పరిపాలనా చర్యలను త్వరలో ప్రారంభించనున్నట్లు సీఎం తెలియజేశారు. తమ విన్నపాన్ని ప్రభుత్వం ఆదరించడం పట్ల మంత్రి తుమ్మల సీఎం రేవంత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రతిపాదన అమలయితే తెలంగాణ విద్యా రంగానికి కొత్త ఒరవడి ఏర్పడుతుందని, భవిష్యత్ శాస్త్రవేత్తలకు ఇది ప్రేరణగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### విద్యార్థులకు, పరిశోధకులకు విశేష ప్రయోజనం

ఈ యూనివర్సిటీ ఏర్పాటుతో భవిష్యత్తులో తెలంగాణ మైనింగ్ రంగం మరింత శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతుందని, ఖనిజ పరిశోధనలు వేగవంతమవుతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భూగర్భ పరిశోధనల్లో నూతన ఆవిష్కరణలకు ఈ విశ్వవిద్యాలయం వేదిక కానుంది. దేశవ్యాప్తంగా ఇలాంటి విశ్వవిద్యాలయాలు కొద్దిగా మాత్రమే ఉండటంతో, తెలంగాణ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం రాష్ట్రానికి, విద్యార్థులకు మేలును కలిగించే అంశంగా మారనుంది.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆడ శిశువు జనన వేడుకలు

**ముదిగొండ మార్చి 26 మహా :** జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు”మాఇంటి మణిదీపం”కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో వల్లభిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆడ శిశువు జనన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించి ధ్రువపత్రం అందించి,శాలువతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజకుమారి మాట్లాడుతూ ఆడపిల్లలు జన్మించడం స్వాగతించాలన్నారు. ఆడపిల్లల వల్ల కుటుంబానికి కలిగే ప్రయోజనాలు గురించి ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎన్ విజయలక్ష్మి,ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి,పిహెచ్సి వైద్యాధికారి కందిబండ ధర్మేంద్ర,అడిషనల్ శిశు సంక్షేమ అధికారి జి శాంతి,అంగన్వాడి టీచర్స్, సుజాత,బియమ్మ,తిరుపతమ్మ,నిర్మలకుమారి, కృష్ణవేణి,పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్పొరేట్ కార్యాలయంలో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 26,మహా.:** సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం ఛాంబర్లో బుధవారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జిఎం(పర్సనల్), ఐఆర్,పిఎం వెల్ఫేర్ కవితా నాయుడు అధ్యక్షతన ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్‌టియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) బి. రాజ గోపాల్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, ఈఈ(సివిల్) క్రాంతి, ఐఎన్‌టియూసి కార్పొరేట్ ప్రతీధులు సంజయ్, లలిత లక్ష్మి, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## గంజాయిని రవాణా చేసిన నిందితుడి ఆస్తుల జప్తు

**భద్రాద్రి కొత్తగూడెం - మహా:** ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేసిన పలు కేసులలోని నిందితుడి ఆస్తుల జప్తు చేసిన విషయం జిల్లాలో సంచలనంగా మారింది. అక్రమ ఆస్తులను జప్తు చేసే విధంగా కృషి చేసిన జూలూరుపాడు పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక,బూర్గంపాడు మండలం, కోయగూడెం గ్రామపంచాయతీ, తాళ్లగొమ్మోరు గ్రామానికి చెందిన, దుగ్గెంపూడి శివ శంకర్ రెడ్డి (35 ), బూర్గంపాడు మండలం, సారపాక, మసీదు రోడ్డుకు చెందిన కార్ డ్రైవర్ నాగేంద్రబాబు (27) , ఇద్దరూ కలిసి నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తూ జూలూరుపాడు పోలీసు వారికి ది 2024, సెప్టెంబర్ 8 వి తేదీన న పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టు నందు హాజరు పరిచారు.



మన పాప మన ఇంటికి మణిదీపం కార్యక్రమంలో భాగంగా బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో దంపతులను అభినందిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతిబాయి.

FOLLOW: @ANNTELUGU
27-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



మన పాప మన ఇంటికి మణిదీపం కార్యక్రమంలో భాగంగాకూసుమంచిలో నాగమణి-నరేష్ దంపతులను అభినందిస్తున్న పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత



మన పాప మన ఇంటికి మణిదీపం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో దంపతులను అభినందించిన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి.



మన పాప మన ఇంటికి మణిదీపం కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండలం లింగంబంజర గ్రామంలో సావిత్రి-వినోద్ దంపతులను అభినందించి స్వీట్లు అందించిన ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు.



మన పాప-మన ఇంటికి మణిదీపం కార్యక్రమాన్ని కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వన అధికారి ఎం. వి. మధుసూదన్ పాల్గొన్నారు.

# నాయకులందరూ గ్రామ పర్యటన చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**పాలేరు, మార్చి 26:మహా:** వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానం దేశ సమగ్రతను కాపాడే ప్రగతిశీల ఆలోచనగా భారతీయ జనతా పార్టీ భావిస్తోందని, ఈ విధానం అమలులోకి వస్తే అధికారి వ్యవస్థ పాలనపరమైన అంశాలపై పూర్తిగా కేంద్రీకృతమై పనిచేయగలుగుతుందని, ఇక ఎన్నికల వల్ల కలిగే వృధా ఖర్చు ఆదా చేసి దేశ అభివృద్ధికి వినియోగించవచ్చని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. బుధవారం పాలేరు బి వి ఆర్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు పుణ్యావతి అధ్యక్షతన జరిగిన మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా లో వన్ నేషన్, వన్ ఎలక్షన్ అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశంలో ఏటా ఏదో ఒక ప్రాంతంలో ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. దీనివల్ల పరిపాలన క్షీణిస్తుందనే అపోహ కలుగుతోంది. అధికారులంతా ఎన్నికల నిర్వహణ, వ్యూహాలు, భద్రతా చర్యలపై కేంద్రీకృతమవుతారు. అయితే, ఒకే సమయంలో ఎన్నికలు జరిగితే అధికారి వ్యవస్థపై భారం తగ్గుతుంది. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన పాలన సాధ్యమవుతుంది. దేశ అభివృద్ధికి మరింత ఎక్కువగా నిధులు వెచ్చించవచ్చు" అని వివరించారు.

### పార్టీ బలోపేతానికి నాయకుల కృషి కీలకం

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో కార్యకలాపాలు చేపట్టాలని, ప్రజల మధ్యకి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలని కోటేశ్వరరావు సూచించారు. "పార్టీని నమ్మి పనిచేస్తున్న కార్యకర్తలు భవిష్యత్తులో గొప్ప నాయకులుగా ఎదగడం అనివార్యం. మేము కార్యకర్తల పట్ల కృతజ్ఞతతో ఉంటాం. పార్టీలో ప్రజల విశ్వాసాన్ని పెంచేందుకు ప్రతి నాయకుడు మూడు గ్రామాల్లో తప్పనిసరిగా పర్యటించాలి" అని స్పష్టం చేశారు.



### గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణపై దృష్టి

పార్టీ కార్యాచరణను మరింత దృఢతరం చేయడానికి మండల అధ్యక్షులు ఎక్కువ సమయం కేటాయించాలని ఆయన కోరారు. బూత్ స్థాయిలోనూ పార్టీ శక్తిని విస్తరించాలని, గ్రామాల్లో నేతలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కొని సం బంధిత అధికారుల ద్వారా పరిష్కారం చేయాలని సూచించారు. "ఇటీవల పార్టీకి దూరంగా ఉన్న నాయకులను మళ్లీ చురుకుగా మెలగించే బాధ్యత మండల నాయకులదే. అభిప్రాయ భేదాలు, స్వార్థాలను పక్కన పెట్టి, పార్టీని మరింత బలోపేతం చేయడమే అందరి లక్ష్యంగా ఉండాలి" అని సూచించారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను సాధించేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. "ప్రతి నాయకుడు గ్రామ స్థాయిలో ప్రజలను కలవాలి. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలి. ఎన్నికలు రాగానే కాదు, ఎప్పుడూ ప్రజలతో మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి" అని అన్నారు.ఈ సందర్భంగా పిలుపునిచ్చారు నూతనంగా నియమించిన జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరావు ను కుసుమంచి మండల కమిటీ తరఫున ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవి కుమార్, జిల్లా కార్యదర్శి హాట్య నాయక్ , నల్లగట్టు ప్రవీణ్ కుమార్ , మందడపు సుబ్బారావు, బానోతు రవి రాథోడ్, బజ్జూరు మల్లారెడ్డి, బెల్లం మురళి, ఉపేందర్ రెడ్డి, నరేష్, మహేందర్, వెంకట్ రెడ్డి , మట్ట రాములు, వెంకటేశ్వర్లు అనేకమందిని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

# ఖమ్మం నగర ప్రజలకు శుభవార్త

## ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ రాయితీ

**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటి పన్ను బకాయిదారులకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి గణనీయమైన ఊరటను ప్రకటించింది. వన్ టైం సెటిల్‌మెంట్ పథకం కింద ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ కల్పించనుంది. అయితే ఈ ప్రయోజనం 2025 మార్చి 31 లోపు పన్ను చెల్లించిన వారికి మాత్రమే వర్తించనుంది. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ 60 డివిజన్లలోని పన్ను బకాయిదారులు వీలైనంత త్వరగా తమ బకాయిలను చెల్లించి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. పన్ను చెల్లింపును మరింత సులభతరం చేయడం కోసం ప్రత్యేక కౌంటర్లను ప్రతి డివిజన్‌లో ఏర్పాటు చేశారు. పన్ను బకాయిదారులు తమ డివిజన్‌కు చెందిన బిల్ కలెక్టర్‌ను సంప్రదించడం ద్వారా లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో తమ బకాయిలను చెల్లించవచ్చు.

# లారీ ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు

**కారేపల్లి, మహా:** ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్ని యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన బుధవారం కారేపల్లిలో చోటుచేసుకుంది. పోలంపల్లి కి చెందిన ఈసం వినీత్ మోటర్ సైకిల్‌పై కారేపల్లి సినిమా సెంటర్ వైపు వెళ్తుండగా ఎదురుగా రాంగ్ రూట్లో కంకర లోడు లారి వస్తూ మోటర్ సైకిల్ ను ఢీ కొట్టింది ఈప్రమాదంలో వినీత్ తలకు బలమైన గాయమై స్పృహ కొల్పోయాడు. అతనిని కారేపల్లి పీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మం అసుపత్రికి తరలించారు.

# మార్చి 29 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**సత్తుపల్లి - మహా:** మండలంలో రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్చి 29 నుంచి ఏర్పాటు చేయనున్నట్లు మండల పరిషత్ ప్రత్యేక అధికారి సునీల్ రెడ్డి తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీరు, రైతులు కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ మండల వ్యవసాయ అధికారి, ఐకెపి అధికారులు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

## సిపిఎం కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

### తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేత...




**కూసుమంచి, మార్చి 26, మహా:** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని, మరో మహోద్యమం తప్పదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కరించాలని తహసిల్దార్ కరుణశ్రీ కి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. సాధ్యమైనంత వరకు తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని, ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే ఈరోజు 400 మందితో ధర్నా జరిగినదని, ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే 4000 నుండి 5000 మందితో మండల ప్రభుత్వ కార్యాలయాలని ముట్టడించి మహా ఉద్యమం చేయబడతామని ప్రభుత్వాలను హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 6 గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారని, వ్యవసాయ కార్మికులకు 100 వందరోజుల పని గ్యారంటీ, నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, మహిళా రిజర్వేషన్ బిల్లు, నల్లధనాన్ని వెనక్కి తేవడం లాంటి హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని గుర్తు చేశారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలు మహిళలకు ఒక ఉచిత బస్సు తప్పితే, మిగిలిన 5 గ్యారంటీలు అగమ్య గోచరంగానే ఉన్నాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలల్లో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఉపాధి, పెండింగ్ బిల్స్ ,రైతుల గిట్టుబాటు ధర, సాగునీరు, రుణమాఫీ, రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, పెన్షన్లు, మహిళలకు రూ.2500, పథకాన్ని అమలుకు నోసుకొని పరిస్థితిలో ఉందని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలు ,ప్రకృతి వైపరీత్యాలు, సీజన్ వ్యాధులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని, చేయడానికి పని లేక నిరుద్యోగ సమస్య ను యువత వెంటాడుతుంటే, ఇస్తామని ప్రకటించిన నిరుద్యోగ భృతి విధివిధానాలు ఇప్పటికీ ప్రకటించలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు, విద్యార్థుల స్కాలర్షిప్ సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటూ పడిందని. పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మత రావు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఎర్రబోయిన భారతి, పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, యడవల్లి రమణారెడ్డి బిక్కసాని గంగాధర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కర్ణబాబు, గన్య నాయక్, తాళ్లూరి వెంకటేశ్వరరావు,మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకటేశ్వర్లు, జవ్వాజి శ్రీను,పందిరి వీరారెడ్డి, వెంగళరావు, చీర్ల రాధాకృష్ణ, పలు గ్రామాల సిపిఎం పార్టీ కార్యదర్శులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మధిర ప్రాంత కళాకారులను ప్రోత్సహించండి



**మధిర మార్చి 26 మహా:** మండల పరిధిలోని ఖాజీపురం గ్రామానికి చెందిన ప్రముఖ నటుడు ఎ.ఆర్.సమీర్ రచన దర్శకత్వంలో ఎ.ఎస్.ఆర్ పిక్చర్స్ మన మధిర సినిమా బ్యానర్ పై తానే హీరోగా నటిస్తూ రూపొందిస్తున్న డైరెక్టర్ సాబ్ ఎ.ఆర్.సమీర్ భాయ్" చిత్రం 06వ షెడ్యూల్ షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుంది. మధిర పరిసర ప్రాంతాల్లో ఈ సినిమా షూటింగ్ జరిగింది. ఆత్కూరు గ్రామానికి చెందిన రహీమ్, మధిరకు చెందిన బత్తుల రవీంద్ర, కపిలవాయి శ్రీధర్ శర్మ, మామునూరు గ్రామానికి చెందిన అనంత్ రామిరెడ్డి షూటింగ్ లో పాల్గొన్నారు. ఈ చిత్రం తనకు ఎంతో ప్రత్యేకమైనదని తన నిజ జీవిత కథలోని కొన్ని సంఘటనలు మరియు కల్పిత కథను మేళవించి రూపొందిస్తున్న తన బయోపిక్ చిత్రంలో తన పాత్రలో తానే నటిస్తూ దర్శకత్వం చేయటం తనకెంతో సంతోషంగా ఉందని సినిమా డైరెక్టర్ అవ్వాలన్న లక్ష్యాన్ని పెట్టుకొని లక్ష్యం కోసం పోరాడుతున్న తనలాంటి ఎంతోమంది నూతన యువదర్శకులకు మరియు యువతకు ఈ చిత్రం ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చిత్రాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి విడుదల చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు మరియు మధిర పరిసర ప్రాంత ప్రజలు తమ చిత్రాలను మధిర సిటీ కేబుల్ 05, 06 నెంబర్ ఛానెల్స్ లో మరియు ఏఆర్ సమీర్ టాకీస్ మధిర యుట్యూబ్ ఛానెల్లో తప్పక చూసి లైక్ షేర్ సబ్స్క్రయిబ్ చేసుకొని మధిర ప్రాంత కళాకారులను ప్రోత్సహించవల్సిందిగా ఎ.ఆర్.సమీర్ కోరారు.

# రంజాన్ సందర్భంగా రంజాన్ కిట్స్ పంపిణీ



**నేలకొండపల్లి, మార్చి 26 మహా:** రంజాన్ సందర్భంగా నేలకొండపల్లి పట్టణ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో రంజాన్ కిట్స్ ను పంపిణీ చేశారు. పండుగ ను ప్రతీ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకోవాలని... ముస్లిం ప్రతినిధులు కమిటీగా ఏర్పడి... రంజాన్ రోజున అవసరమైన సామాగ్రి ని ప్రతీ ఇంటికి అందించే కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రతినిధులు మాట్లాడారు.... పండుగ ను ప్రతీ ఒక్కరూ సమానంగా జరుపుకోవాలని కిట్స్ ను ప్రతీ ఇంటికి చేర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాల్, వాజీద్, అబ్దుల్ నబీ, రఫీ, జాన్ మోహ్మద్, ఫేక్ భాసింసాహెబ్, సత్తార్, సైదా, మస్తాన్, సలాం తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుట్టింది.. బహుమతి అందింది..



**కూసుమంచి, మార్చి 25, మహా:** ఆడపిల్ల పుడితే అందరం వచ్చి సన్మానించి అభినందిస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఇటీవలే ప్రకటన చేశారు. జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఆయా మండలాల అధికారులు, ఉద్యోగులు ఆడపిల్ల పుడితే ఆ బిడ్డ ఇంటికి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఇంతలో కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో తంగెళ్ళ లక్ష్మినర్సు-లక్ష్మి దంపతులకు ఆడబిడ్డ పుట్టింది. విషయం తెలుసుకున్న పాలేరు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీవో రామచంద్రయ్య, కార్యదర్శి హారీష్, కూసుమంచి మండలం ఏసీడీఎస్, మండల పరిషత్ అధికారులు పాలేరు గ్రామానికి చేరుకుని ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. వారికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# కిష్టారం ఓపెన్‌కాస్ట్ రికార్డు

**సత్తుపల్లి, మార్చి 26: మహా:** సింగరేణి సంస్థలో మరో గొప్ప విజయాన్ని కిష్టారం ఓపెన్‌కాస్ట్ గని నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్చి 24న "ఉత్పత్తి దినం" గా పాటించిన సందర్భంగా, లక్ష్యంగా నిర్ధేశించిన 8,000 టన్నుల బొగ్గును మించి 12,814.660 టన్నుల బొగ్గు డిస్పాచ్ చేయడం విశేషం. ఈ అపూర్వ విజయాన్ని పురస్కరించుకుని బుధవారం కిష్టారం శాస్త్ర స్థలం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్ట్ అధికారి యం వి నరసింహారావు పాల్గొని ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థ అధినేత బలరాం ఆదేశాల మేరకు ఉత్పత్తి దినాన్ని విజయవంతంగా నిర్వహించామని, ఈ ఘన విజయానికి ఉద్యోగుల కృషి ముఖ్య కారణమని అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా ఉత్పత్తి, రక్షణ ప్రమాణాలు పాటిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలరీ మేనేజర్ శ్రీ రామకృష్ణ, ఇంజనీర్ మాధవరావు, రక్షణ అధికారి గోపికిశోర్, గుర్తింపు సంఘాల ఏఐటీయూసీ గని కార్యదర్శి భరణి, ఐ ఎన్ టి యు సి గని కార్యదర్శి అఫ్రోజ్, సంక్షేమ అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రక్షణ నాణ్యతా ప్రమాణాలపై డైరెక్టర్ పా సమీక్ష



**సత్తుపల్లి, మార్చి 26, మహా:** సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం కిష్టారం, జె విఆర్ ఓసీ లను జనరల్ మేనేజర్ సాలెం రాజ్ తో కలిసి పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తిలో నాణ్యత ప్రమాణాలు రక్షణ చర్యలను ఆయన సమీక్షించారు. బ్లాస్టింగ్ చేసే సమయంలో దుమ్ము ధూళిని నియంత్రించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఆదేశించారు. జేవిఆర్ఓసి, సిహెచ్ పి చుట్టూ, సైలో బంకర్ చుట్టూ ఉన్న విండ్స్ బ్యారియర్ల ఎత్తు పెంచాలన్నారు. సిహెచ్ పి చుట్టూ గ్రీనరీ ఏర్పాటు చేసేందుకు మొక్కలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టారం పిఓ నరసింహారావు, జేవిఆర్ఓ సి పిఓ ప్రహ్లాద్, జే వి ఆర్ సి హెచ్ పి ఇంచార్జ్ సోమశేఖర్, ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డి, ఏరియా పర్యావణాధికారి సత్యనారాయణ, కిష్టారం ప్రాజెక్టు ఇంజనీర్ రమణారావు, కృష్ణారాం మేనేజర్ బుడగం రామకృష్ణ, సేఫ్టీ అధికారి గోపి కిషోర్, అదరపు మేనేజర్ బాబు, కిష్టారం ఓసి సర్వే ఆఫీసర్ శ్రీనివాస్, సంక్షేమ అధికారివిజయ సందీప్ పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
27-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాచలంలో కుప్పకూలిన ఆరు అంతస్తుల భవనం

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం

- శిథిలాల కింద చిక్కుకున్న కూలీలు!
- ఫిర్యాదులున్నా చర్యలేదు
- ఐటీడీఏ ఆదేశాలను బేఖాతర్ చేసిన అధికారులు!
- భద్రాచలం అక్రమ నిర్మాణాలకు అడ్డా.
- ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలా?
- పాత భవనంపై నాలుగు అంతస్తులు.
- నాసిరక నిర్మాణమే ప్రాణాలు బలితీసుకున్నదా?
- ట్రస్ట్ పేరిట విరాళాలు, అక్రమ భవనం.
- భవన యజమాని పరారైపోవడంతో అనుమానాలు!



**భద్రాచలం - మహా:** భద్రాచలం పట్టణం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. వాణిజ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ పవిత్రక్షేత్రంలో, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం సాగుతున్న ఓ ఆరంతస్తుల భవనం ఒక్కసారిగా కూలిపోయి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదం ఊహించనిది, కానీ పూర్తి బాధ్యతా రహితంగా సాగిన నిర్మాణ ప్రక్రియకు ప్రతిఫలంగా మారింది. భద్రాచలం సూపర్ బజార్ సెంటర్ ప్రాంతంలో గత కొంతకాలంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే విమర్శలున్నా, అధికార యంత్రాంగం అనుసరించిన నిర్లక్ష్య ధోరణి, ఈ ప్రమాదానికి దారి తీసింది. ఇప్పటికే అధికారుల వద్ద భవనం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించబడుతోందని ఫిర్యాదులు వచ్చాయి. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ దీనిపై విచారణ జరిపి భవనాన్ని కూల్చివేయాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించినా, ఆ ఉత్తర్వులను నిర్లక్ష్యం చేయడం ఇప్పుడు అసంఖ్యాక కుటుంబాలను కన్నీరులో ముంచెత్తింది. ఈ భవనం పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించబడింది. అసలు రెండు అంతస్తుల భవనం మాత్రమే ఉండాల్సి ఉండగా, పాత భవనంపైనే నాలుగు అంతస్తులు అదనంగా నిర్మించారు. దీనికి ఉపయోగించిన నిర్మాణ సామగ్రి పూర్తిగా నాసిరకమని తెలుస్తోంది.

## అధికారుల నిర్లక్ష్యం

**ఫిర్యాదుల్ని పట్టించుకోని అధికారులు**

భద్రాచలంలోని పలు భవనాలపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ, అధికారులు వాటిని నిర్లక్ష్యం చేశారు. ప్రజల ప్రాణాలను అశ్రద్ధగా తీసుకుంటూ, అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం లేదా వాటిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందడం ఇటువంటి ఘటనలకు కారణమవుతోంది.

## భవనం యజమాని పరారై పోవడం

ప్రమాదం జరిగిన వెంటనే భవన యజమాని శ్రీనివాసరావు పరారైనట్లు తెలుస్తోంది. ఈయన ట్రస్ట్ పేరిట విరాళాలు సేకరించి, నిర్మాణ నిబంధనలను పాటించకుండా భవన నిర్మాణం చేపట్టాడు. ఇప్పటికే ఈ భవనంపై ఫిర్యాదులు ఉన్నా, అధికారుల అశ్రద్ధ కారణంగా అతడికి ఎటువంటి ఆంక్షలు విధించలేదు. భద్రాచలం వంటి ప్రాంతాల్లో భవనాల అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడానికి సరైన పర్యవేక్షణ లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. పట్టణ అభివృద్ధి నియంత్రణ అధికారుల ప్రమేయం లేకుండా, మునిసిపాలిటీ, పంచాయతీరాజ్ శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం ఇలాంటి ప్రమాదాలకు దారితీస్తోంది.

## ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం

ఈ ప్రమాదం భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పెద్ద గుణపాఠంగా మారాలి. ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టాలి: అక్రమ భవనాలపై కఠిన చర్యలు భద్రాచలంలో అన్ని అనుమతిలేని భవనాలను గుర్తించి కూల్చివేయాలి. ారణ భవనాన్ని కూల్చివేయాలని ఇచ్చిన ఆదేశాలను అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలి. అధునాతన భవన నిర్మాణ నియమావళి నూతన భవనాలకు సరైన నిబంధనలు రూపొందించి, ఖచ్చితంగా అమలు చేయించాలి. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు భవన నిర్మాణ నిబంధనల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, అక్రమ నిర్మాణాల నివారణకు ప్రజాస్వామిక మద్దతు తీసుకోవాలి. భద్రాచలంలో జరిగిన ఈ ప్రమాదం నిబంధనలను పట్టించుకోకుండా సాగుతున్న నిర్మాణాల తీరుకు అద్దం పడుతోంది. ఇదే ధోరణి కొనసాగితే, మరిన్ని అమాయకుల ప్రాణాలు బలయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం అనివార్యం. ఈ విషయంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, తమ ప్రాణాలకు ముప్పుగా మారే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది.

## మరెన్నో ప్రమాదాలు ఎదురవుతాయా?

ఈ ఘటన భద్రాచలం పట్టణంలో జరుగుతున్న నిర్మాణాలపై అనేక అనుమానాలను తెస్తోంది. ఇది ఒక్కటే కాదు, ఇలాంటి అనేక భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మితమవుతున్నాయి. అనధికారిక అనుమతులు లంచాలతో అక్రమ కట్టడాలకు మదుపు భద్రాచలం పట్టణంలోని అనేక భవనాలు అధికారుల చేతుల మీదుగా అక్రమ అనుమతులు పొందుతున్నాయి. లంచాల ద్వారా భవన యజమానులు నిబంధనలను దాటికి అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారు. ట్రస్టుల పేరిట విరాళాల దుర్వినియోగం కొన్ని వ్యక్తులు దేవాలయాల పేరుతో విరాళాలు సేకరించి, వాటిని తమ స్వప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారు. ఇటువంటి అక్రమ కట్టడాలకు అనేక మత సంస్థలు కూడా కారకమవుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం కూలిన సమయంలో, భవనంలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అక్కడ పని చేస్తున్న కార్మికులు ఊహించనిదిగా శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారం ప్రకారం, ఏడుగురు మరణించగా, ఇంకా చాలామంది శిథిలాల కింద ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యలు జోరుగా కొనసాగుతున్నాయి.